ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 14.04.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. సమ్మిళిత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జాతి యావత్తు ఈరోజు ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తోంది.
3. ఈరోజు కేరళ,తమిళనాడు, ఒడిషా రాష్ట్రాల ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారు.
4. ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా ఈరోజు లక్నోలో లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడనుంది.

--------------------------

**DAY PM- HARYANA**

సమ్మిళిత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దళితులు, అనగారిన వర్గాల వికాసం కోసం పని చేయడమే బీజేపీ మంత్రమని ప్రధానమంత్రి పేర్కొన్నారు. హర్యానాలో ఈ రోజు వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నారు. హిసార్ నుండి అయోధ్యకు వాణిజ్య విమాన సేవను ప్రారంభించారు. హిసార్ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ భవనాన్ని 410 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. విమాన సేవల వల్ల హర్యానా ప్రజలకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**------------ బైట్ నరేంద్ర మోదీ ---------**

బాబా సాహేబ్ జయంతిని దళితులు, అనగారిన వర్గాలకు దీపావళిగా అభివర్ణించారు. 2014కు ముందు దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు ఉండగా ప్రస్తుతం వాటి సంఖ్య 150కి చేరిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉడాన్ పథకం వల్ల వేలాది మంది భారతీయులకు విమాన సేవలు పొందే అవకాశ లభించిదన్నారు. ప్రాంతీయ వాణిజ్యానికి విమాన సేవలు దోహదపడుతాయని ఈ సందర్భంగా మాట్లాడిన హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ పేర్కొన్నారు.

ఈ రోజు మధ్యాహ్నం యమునానగర్‌లో దీన్‌బంధు ఛోటు రామ్ థర్మల్ పవర్ ప్లాంట్ లో 800 మెగావాట్ల విద్యుత్ కర్మాగారం, ముకరబ్‌పూర్‌లో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్, భారత్‌మాల ప్రాజెక్ట్ కింద ఒక వెయ్యి డెబ్బై కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో నిర్మించనున్న 14 కిలో మీటర్ల రేవారీ బైపాస్ ప్రాజెక్ట్ తో సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.

**NSD**

**-------------------------**

**AMBEDKAR TRIBUTE - PARLIAMENT**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశం యావత్తు ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఇతర ప్రముఖులు ఈ ఉదయం పార్లమెంట్ భవన ఆవరణలోని బాబాసాహెబ్ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, రాజ్యసభలో సభాపక్ష నేత జేపీ నడ్డా, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, తదితరులు పాల్గొన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పార్లమెంటు సెంట్రల్ హాల్‌లోని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

**NSD**

------------------------

**PREZ-AMBEDKAR JAYANTI**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అంబేద్కర్ కు నివాళి అర్పించారు. బాబాసాహెబ్ తన స్ఫూర్తిదాయక జీవితంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సృష్టించుకున్నారని రాష్ట్రపతి పేర్కొన్నారు. తన అసాధారణ విజయాలతో ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ గౌరవాన్ని పొందారని పేర్కొన్నారు. బాబాసాహెబ్‌ను అద్భుతమైన సామర్థ్యాలు, బహుముఖ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిగా అధ్యక్షుడు ముర్ము అభివర్ణించారు. బాబాసాహెబ్ ను ఆర్థికవేత్త, విద్యావేత్త, న్యాయవాది, గొప్ప సామాజిక సంస్కర్తగా రాష్ట్రపతి పేర్కొన్నారు.

**NSD**

------------------------

**PM AMBEDKAR**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఆయనకు నివాళులు అర్పించారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే దేశం సామాజిక న్యాయ స్వప్నాన్ని సాకారం చేసుకోవడంలో అంకితభావంతో నిమగ్నమై ఉందని మోదీ ఒక ట్వీట్‌లో పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ నియమాలు, ఆదర్శాలు స్వావలంబన, అభివృద్ధి చెందిన భారతదేశ స్ఫూర్తికి బలాన్ని, వేగాన్ని ఇస్తాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**AP-FACTORY ACCIDENT**

ఆంధ్రప్రదేశ్ లోని అనకాపల్లి జిల్లా ఫ్యాక్టరీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ విపత్తు నిధి నుండి రెండేసి లక్షల రూపాయలు అందజేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. గాయపడ్డవారికి ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు అందిస్తామని వివరించారు. ఈ దుర్ఘటన అత్యంత బాధాకరమని ఒక సామాజిక మాధ్యమ పోస్టులో ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశాభావాన్ని ప్రధానమంత్రి వ్యక్తం చేశారు.. స్థానిక యంత్రాంగం బాధితులకు సహకారం అందజేస్తోందని వివరించారు.

**PIB**

------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------------

**PREZ- ODIA NEW YEAR**

ఈరోజు కేరళ,తమిళనాడు, ఒడిషా రాష్ట్రాల ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారు. కేరళ ప్రజలు విషు, తమిళనాడు ప్రజలు పుతాండు, ఒడిషా ప్రజలు పన సంక్రాంతి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఒడియా నూతన సంవత్సరం పన సంక్రాంతి మహా విషుబ్ సంక్రాంతి వేడుకల సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పన సంక్రాంతి సమాజానికి ప్రేమ, శాంతి సందేశాన్ని తీసుకువస్తుందని రాష్ట్రపతి సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ ఆనందకరమైన పండుగ దేశం కోసం అంకితభావంతో పనిచేయడానికి ప్రజలను ప్రేరేపిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా అందరికీ ఆనందం, శ్రేయస్సు లభించాలన్న ఆశాభావాన్ని రాష్ట్రపతి వ్యక్తం చేశారు.

**NSD**

-------------------------

**VISHU - KERALA**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేరళ ప్రాంతీయులు ఈరోజు నూతన సంవత్సరమైన విషును జరుపుకుంటున్నారు. కేరళలో పంట, శ్రేయస్సుల పర్వదినంగా విషు ను జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున శ్రీకృష్ణుడిని పూజిస్తారు. విషు సమృద్ధి, కొత్త ప్రారంభాలను సూచిస్తుంది. ఈ రోజు మొదటగా "విషుక్కని" తో ఈ రోజు ప్రారంభమవుతుంది. ఇందులో శ్రీకృష్ణుడిని కనికొన్న పూలు, కని వేలరి, పండ్లు,

కూరగాయలు, బంగారం, నాణేలు మొదలైన వాటితో పూజిస్తారు. గురువాయూర్, పద్మనాభస్వామి ఆలయం, శబరిమల వంటి ప్రధాన దేవాలయాలలో "విషుక్కని" ప్రత్యేక పూజలు ఈరోజు జరుగుతున్నాయి. తెల్లవారుజాము నుండే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు.

**NSD**

-------------------------

**REV. TAMIL NEW YEAR DAY**

ప్రపంచవ్యాప్తంగా తమిళ ప్రజలు నూతన సంవత్సరం పుతాండు వేడుకలు ఈరోజు జరుపుకుంటున్నారు. తమిళ నెల చితిరై మొదటి రోజున పుతాం డును జరుపుకుంటారు. ప్రజలు తమ ఉద్యోగ వ్యాపారాలలో విజయం కోసం ప్రార్థనలు చేస్తూ, దేవాలయాలను సందర్శిస్తారు.

**NSD**

-------------------------

**DRDO-LASER WEAPON**

భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ అత్యాధునిక లేజర్ ఆధారిత ఆయుధాన్ని విజయవంతంగా పరీక్షించింది. భారత్ తొలిసారిగా 30 కిలోవాట్ల లేజర్ ఆధారిత ఆయుధ వ్యవస్థను ఉపయోగించి ఫిక్స్ డ్-వింగ్ ఎయిర్‌క్రాఫ్ట్, క్షిపణులు, స్వార్మ్ డ్రోన్‌లను కూల్చివేసే పరీక్షను విజయవంతంగా చేపట్టింది. దీంతో అమెరికా, చైనా రష్యాతో సహా ఎంపిక చేసిన దేశాల జాబితాలో భారత్ చేరింది. రక్షణ పరిశోధన అభివృద్ధి శాఖ కార్యదర్శి, DRDO చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ మాట్లాడుతూ.... ఇది ప్రారంభం మాత్రమేనని, ఈ ప్రయోగశాలతో పాటు, ఇతర DRDO ప్రయోగశాలలు, పరిశ్రమలు, విద్యాసంస్థల సమిష్టి కృషి త్వరలోనే

గమ్యస్థానానికి తీసుకెళ్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**-------- బైట్ సమీర్ వి కామత్ ------**

అధిక శక్తి గల మైక్రోవేవ్‌లు, విద్యుదయస్కాంత పల్స్ వంటి ఇతర అత్యాధునిక వ్యవస్థలను కూల్చివేసే సామర్థ్యాన్ని అందించే అనేక సాంకేతికతలపై కూడా DRDO పనిచేస్తోందని డాక్టర్ కామత్ అన్నారు.

**NSD**

------------------------

**PARTHA GHOSH**

రిటైర్డ్ ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి పార్థ ఘోష్ ఈ ఉదయం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా ఆయన కామెర్లు, కొన్ని ఇతర అనారోగ్యాలతో బాధపడుతున్నారు. ఆయన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ఆకాశవాణి, దూరదర్శన్ సంస్థల్లో సేవలందించారు. గత డిసెంబర్‌లో ఉద్యోగ విరమణ చేశారు.

**NSD**

------------------------

**REV. IPL T20 CRICKET**

ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా ఈరోజు లక్నోలని ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు పోటీపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

కాగా నిన్న రాత్రి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ జట్టు- ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై 12 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**NSD**

------------------------

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

--------------------------

**KAH** **DP-I**
**14.04.2025**

**DAY PM- HARYANA**

Prime Minister Narendra Modi flagged off commercial flight from Hisar to Ayodhya and laid the foundation stone of the terminal-2 building at the Hisar airport today. The new terminal project, valued at over Rs 410 crore, will feature a modern passenger terminal, a dedicated cargo facility, and an air traffic control building. Addressing a public gathering on the occasion, the Prime Minister reaffirmed the BJP's commitment to inclusive growth. He said, his party's mantra is to work for the rapid development of all Dalits, poor, marginalised, and backward communities in Haryana. The Prime Minister paid homage to Baba Saheb Dr Bhim Rao Ambedkar and said his birth anniversary is like a "Diwali" for Dalits, the marginalised and backward communities. The Prime Minister said, working in line with the Babasaheb's mantra, flights have started from Shri Krishna's land to Lord Ram's Ayodhya." Prime Minister Modi said he is proud that Haryana is working with seriousness towards fulfilling the resolve of Viksit Bharat. He said, before 2014, India had just 74 airports and this number has now crossed the 150. He also highlighted the success of the Centre's UDAN scheme, which has enabled thousands of Indians to fly for the first time.

Speaking on the occasion, the Haryan Chief Minister Nayab Singh Saini said, the launch of air services will greatly enhance regional trade, tourism and investment opportunities.

Later today, Prime Minister Modi will travel to Yamuna Nagar in Haryana to inaugurate and lay the foundation stones inaugurate and lay the foundation stone of development projects including 800 MW power unit of Deenbandhu Chhotu Ram Thermal Power Plant, Compressed Biogas Plant in Mukarabpur and over 14 km Rewari Bypass project under

Bharatmala Project, at the cost of over one thousand crore rupees. He will also address a gathering on the occasion.

**CB/IANS/1145 Hrs.DAY PM- HARYANA**

**KAH DP-I 14.04.2025**

**AMBEDKAR TRIBUTE - PARLIAMENT**

President Droupadi Murmu, Vice President Jagdeep Dhankhar, Prime Minister Narendra Modi, Lok Sabha Speaker Om Birla, Deputy Chairman of Rajya Sabha Harivansh, Leader of House in Rajya Sabha J P Nadda, Leader of Opposition in Rajya Sabha Mallikarjun Kharge, Leader of Opposition in Lok Sabha Rahul Gandhi, Union Ministers and Members of Parliament and general public paid tributes to Dr B R Ambedkar at his statue in Parliament House complex today.

Lok Sabha Speaker Om Birla, Delhi Chief Minister Rekha Gupta, Union Ministers, Members of Parliament, Leaders of different political parties paid tributes to Dr Ambedkar at his portrait at the Central Hall of Samvidhan Sadan.

**ANUPAM MISHRA/0915**

**KAH DP-I 14.04.2025**

**PREZ-AMBEDKAR JAYANTI**

President Droupadi Murmu has greeted fellow citizens on the occasion of the birth anniversary of Dr. B.R. Ambedkar. In a social media post, the President said that in his inspiring life, Babasaheb created a distinct identity of his own despite facing extreme difficulties and earned respect around the world with his extraordinary achievements. President Murmu described Babasaheb as a man of prodigious abilities and multifaceted personality.The president highlighted that Babasaheb was an economist, educationist, jurist and a great social reformer. She said that Babasaheb was an ardent advocate of an egalitarian society and he waged a lifelong struggle for economic and social rights of women and deprived classes.

President Murmu said that Babasaheb considered education as an important tool for social change and empowerment of the downtrodden. She added that his contributions in various fields will continue to inspire future generations to work with commitment for nation-building. President Murmu also urged citizens to pledge to adopt the ideals of Dr. Ambedkar in their lives and work to build a nation that embodies the spirit of social harmony and equality.

**AKSHIT/0959**

**SHUKLA::JAIRAJ** **MP-I**
**14.04.2025**

**PM AMBEDKAR**

Prime Minister Narendra Modi today paid tributes to Dr B R Ambedkar on his birth anniversary. In a tweet, Mr Modi said, it is due to the inspiration of Dr Ambedkar that the country is dedicatedly engaged in realizing the dream of social justice today. The Prime Minister said, the principles and ideals of Dr Ambedkar will give strength and momentum to the creation of a self-reliant and developed India.

**ANUPAM MISHRA/0812**

**KAH** **DP-I**
**14.04.2025**

**PREZ- ODIA NEW YEAR**

President Droupadi Murmu has greeted people on Odia New Year Pana Sankranti Mahavishub Sankranti. In a social media post, She said, Pana Sankranti brings a message of love and peace to the society. President Murmu said, this joyful festival also inspires people to work dedicatedly for the country. She wished everyone happiness and prosperity on the occasion.

**<><><>**

**ANUPAM/0935**

**SHUKLA::JAIRAJ** **MP-I**
**14.04.2025**

**REV. TAMIL NEW YEAR DAY**

Puthandu, also known as the Tamil New Year is being celebrated today to mark the beginning of a new calendar year for the Tamil-speaking

community across the globe. Puthandu is observed on the first day of the Tamil month of Chithirai with families coming together and revelling in the festivities. More from our Correspondent:

**V/C- JOY**

***Festivals mean happiness Cheer and sumptuous food. Today people visit Temples making a plea for success in their ventures. Tasty traditional breakfast with idli vada payasam followed by a six taste meal for lunch at home. Mangoes, drumsticks, neem flowers are used in today's recipes . Mango leaf festoons and a beautiful rangoli welcome the guests in every home. As today is a holiday students take a break from their studies for exams. JOY, AKASHVANI NEWS, CHENNAI.***

**JOY/ CHENNAI/MAIL/0730**

**SHUKLA::JAIRAJ MP-I**
**14.04.2025**

**VISHU - KERALA**

Keralites across the globe are celebrating Vishu, the traditional new year today. More from our correspondent:

**V/C- MAYUSHA**

***Vishu, the astronomical New Year ,is the festival of harvest and prosperity in Kerala. Lord Krishna is worshipped in this auspicious day .Vishu symbolises abundance and new beginnings . The day begins with "Vishukkani" the first thing to be seen on the day , in which lord Krishna is adored with kani konna flowers, kani velari, fruits, vegetables , gold ,coins, etc .In major temples like Guruvayur, Sree Padmanabhaswamy temple , Sabarimala etc "vishu kani" and special rituals are being held today, where large number of devotees are flocking from early morning.Vishu is marked with vishu kaineettam,special sadya,lights,family get together filling the atmosphere with joy and hope for a great year ahead. Mayusha for Akashvani News from Thiruvananthapuram.***

**MAYUSHA/THIRUVANANTHAPURAM/MAIL/0536 HRS.**

**KAH DP-I**

**14.04.2025**

**PARTHA GHOSH**

Retired IIS officer Partha Ghosh expired this morning. He was suffering from jaundice and some other ailments for the last few days. He had served PIB, AIR Kolkata, DDK Kolkata, CBC. He retired December last.

**SUSMITA MANDAL/KOLKATA/MAIL/0927 HRS.**

**KAH** **DP-II**

**14.04.2025**

**REV. IPL T20 CRICKET**

In IPL T20 Cricket, Lucknow Super Giants will take on Chennai Super Kings (CSK) at Ekana Cricket Stadium in Lucknow this evening. The match is scheduled to begin at 7:30 PM. Lucknow, with four wins from six matches, sits comfortably in fourth place on the points table, while CSK, with just one win from six games, finds itself at the bottom of the standings.

Last night, Mumbai Indians defeated Delhi Capitals by 12 runs match at the Arun Jaitley Stadium in Delhi. Batting first, Mumbai posted a total of 205 for 5, thanks to Tilak Varma's quickfire 59 runs off 33 balls. In response, Delhi Capitals were bowled out for 193 in 19 overs, despite a valiant 89 runs off 40 from Karun Nair. For Mumbai, Karn Sharma took three wickets and was named Player of the Match.

In another match yesterday, Royal Challengers Bengaluru (RCB) secured a dominant 9 wicket win over Rajasthan Royals at the Sawai Mansingh Stadium in Jaipur. Chasing a target of 174, RCB cruised to 175 for 1 in just 17.3 overs.

**<><><>**

**VISHNU/CRICBUZZ/1041 HRS**